# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine from The Telugu Fine Arts Society, Inc.*

*****************************************************************************************



*****************************************************************************************

దీపావళి కార్యక్రమము - వివరములు 16వ పేజీలో - భాగవతుల చారిటబుల్ ట్రస్ట్- వివరాలు 4,5 పేజీలలో

*****************************************************************************************




TFAS
C/O Dr. R.K. JONNADA
77 HILLCREST DRIVE
MORRISTOWN, N.J. 07960

FIRST CLASS

TO:

SEPTEMBER, 1984

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సాహిత్యపత్రిక

**TELUGU JYOTHI**

*A Literary Magazine from The Telugu Fine Arts Society, Inc.*

సంపుటి: 1 సెప్టెంబరు '84 సంచిక: 87



**Board of Trustees**
**1984 - 1986**

*President*
Dr. Rama K. Jonnada
(201) 267-1764

*Vice President*
Mrs. Bharathi Kondisetti
(201) 328-0759

*Secretary*
Mr. Ramohan Ammanamanchi
(201) 251-8326

*Treasurer*
Dr. Muralikrishna Akkapeddi
(201) 267-7424

**Committee Chairpersons**

*Cultural*
Mrs. Vijaya Chalikonda
(201) 873-2420

*Educational*
Mr. Sankara Rao Polepalli
(201) 445-3279

*Literary*
Dr. K.V. Rao
(212) 886-4647

*Philanthrophic*
Dr. Raja Rao Bandaru
(201) 251-3945

*Social*
Mrs. Jagadamba Bangaru
(201) 780-2292


"ఈ రోజు మీఇంట్లో కూరేం చేశారు?"
"ఏం చేస్తాం? తిన్నాం. అయినా వండుకున్నది పారేస్తామా?"

—అద్దేపల్లి భరత్‌కుమార్, బాపట్ల

"ముసురు పట్టింది బజారు కెళ్ళొద్దు అన్నా వినకుండా వెళ్ళింది మా ఆవిడ. యిప్పుడేమో భోరుమని వర్షం కురుస్తోంది. నాకేదో భయంగా ఉంది" అన్నాడు లోకనాథం.

"మీరేం భయపడకండి-ఏ బట్టలషాపులోనైనా తలదాచుకుంటుంది" అని ఓదార్చాడు మిత్రుడు.

"బట్టలషాపులో నిల్చుందేమోననే నా భయం" అని దీనంగా చెప్పాడు లోకనాథం.

—కె. రవికాంత్, హైదరాబాద్



## వార్తలు.

1. ఆగష్టు 26న జరిగిన PICNIC కార్యక్రమములో పిన్నలు, పెద్దలు తో సహా 60 మంది వరకు విచ్చేసి ఆనందించారు.
2. ఆగష్టు 24న జరిగిన శ్రీ వెంపటి చిన్న సత్యం, శ్రీమతి బాలగారల దగ్గర కూచిపూడి నృత్యము నభ్యసించిన మన యువ జనులు, ఇతరులు జరిపిన నృత్య ప్రదర్శన చాలా బాగుందని ఆహూతులు మెచ్చుకొన్నారు.
3. రాబోవు మన కార్యక్రమములు

దీపావళి – నవంబరు 3, 1984
సంక్రాంతి – జనవరి 12, 1985* (TENTATIVE, MAY HAVE CHANGES IN PARTICIPATION)
త్రిమూర్తి దినోత్సవము – ఫిబ్రవరి లేదా ఏప్రిల్ నెలలలో
ఉగాది – మార్చి 30, 1985*
వసంతారంభోత్సవము – మే నెలలో

ఇతర యువజన కార్యక్రమములు. ఈ సాంస్కృతిక కార్యక్రమములలో నాటిక, విచిత్ర వేషధారణ మొదలైన వెన్నో వుంటాయి. వివరములకు శ్రీమతి విజయ చలికొండ, (201) 873-2420*, లేక డా. రామకృష్ణ జొన్నాడ (201) 267-1764.

[* గత ఆగష్టు నెల సంచికలో యీ తేదీలు, ఫోను నెంబర్లు తప్పుగా ప్రచురించబడ్డాయి. క్షమాపణ కోరుతున్నాను – కిదాంబి రఘునాథ్.]

4. శ్రీ ఈమని శంకర శాస్త్రి, శ్రీ ఎల్లా వేంకటేశ్వరరావుగార్ల పర్యటన త్వరలో ప్రారంభమవ్వుతున్నది. వివరములను అక్టోబరు సంచికలో తెలుపుతాము.
5. డా॥ మాండొలిన్ శ్రీనివాస్ పర్యటన వివరములు వచ్చే సంచికలో.
6. ఈ సంచిక రావడం ఈనెల అనివార్యకారణముల వల్ల ఆలస్యమయినది. క్షమించండి - కి.ర.
7. అట్టిమీది బొమ్మ "ప్రకృతి శోభ" — రచన: అనామధేయము.

ఈ సంచికలో రచనలు పంపి సహాయం చేసిన శ్రీ పురాణం సుబ్రహ్మణ్య శర్మగారికి కృతజ్ఞతలు. కి.ర.


**For Your Legal Needs in the Tri-State Area**

**RADHIKA S. NAGUBANDI**

**ATTORNEY AT LAW**

**49 Maple Avenue, New City, NY 10956**

- REAL ESTATE
- IMMIGRATION
- MATRIMONIAL
- WILLS
- PROBATE
- PARTNERSHIPS
- INCORPORATIONS
- ESTATE PLANNING
- BUSINESS MATTERS

- *Admitted to practice law in NY, NJ, CT & MN*
- *Juris Doctor (cum laude), Hamline School of Law, MN*
- *Recipient of American Jurisprudence Awards*
- *Bachelor of Laws, Andhra University, India*

**APPOINTMENTS CAN BE MADE IN** NEW YORK & NEW JERSEY

**(914) 634-3696 — (914) 634-4004 (evenings)**

YOUTH FORUM

## TELUGU JYOTHI'S 20 QUESTIONS

Compiled by: Dr. K.V. Rao
September, 1984.

In this forum every month 20 interesting and trivial questions are asked; some are easy and some are difficult and some very difficult. There is a good chance that you will know the correct answer to at least one of them; and there is equally a good chance that you will not know the correct answer for at least one of them! Readers are requested to contribute to this forum.

1. When did the first ' battle of sexes ' take place and between whom?
2. Which is the oldest departmental store in existence now in New York City, and which is still functioning?
3. Who said "The Eagle has landed"?
4. What four letter word is used in boxing, basketball, fishing, hockey, golf, baseball and football?
5. When was the first World Elephant Polo Tournament conducted and where?
6. Which is the biggest departmental storein the world and where is it?
7. What was Paul Revere's first profession?
8. What voltage of electricity is used to conduct legal execution?
9. What is the'common habit' of the following 3 great authors while writing - Louis Carroll (author of 'Alice in Wonderland'), Ernest Hemingway (author of 'The Old Man and The Sea') and Thomas Jefferson (author of Constitution of America)?
10. Which is the world's most crooked street (serpentine type)?
11. Who won New York Marathon race 4 times consecutively?
12. Who was the world heavyweight boxing champion from 1952 to 1956?
13. Which country has the maximum number of restaurants per capita income?
14. Who is the only American President who remained unmarried?
15. Anybody can stand for U.S. Presidency, but there are two definite conditions to fulfill before he/she can be considered for such. What are they?
16. Do you know who has or had a 'floating zoo'?
17. Which state in USA has the longest shoreline (continental USA)?
18. Which animal has four knees?
19. Can you guess how many xerox copies would have been made in USA in 1983?

20 When did Madagascar get independence and from whom?

(For answers please see Page 14 & 15)

************************************************************************************************

SCIENCE WORLD

Collected by Dr. K.V. Rao

-In a San Francisco restaurant, two robots have been employed to take orders and serve food and beverages- and even bills! This has attracted many people, especially children.
-GEOSTAR of USA has plans to come out by 1987, with the commercial production of wallet size telephone, flat like a calculator and hid in any pocket or in wallet itself. With the help of the satellites, you can call any person anywhere in USA, just whenever you want and from wherever you are! It comes with a recorder, pocket size, which records messages automatically, whenever you are busy.
-GEOSTAR of USA is planning to go into commercial production of a 4 seater 'family' plane which can be parked in your garage. You drive in or out from the nearest road/platform; it takes off vertically to a specified height (each plane is given a particular height, say, 50 to 100 feet to control the traffic) and goes to a place of your choice totally computer-guided, then you manually control the descent and drive to the garage. Estimated cost is $500000.

Cincinnati Enquirer, Aug 2, 84



# New Era For Indian Villages



Robert Webb

A REVOLUTION with global implications is making Southeast India a showpiece of woman power and co-operative free enterprise. It could be a model for many nations.

In India's Andhra Pradesh state, where poverty, illiteracy and want exist on a massive scale, thousands of villagers have come alive. Once tradition-bound to their homes, women now run thrift societies, make and market products and map and implement community projects. They have, in short, arrived, thanks to a onetime nuclear engineer who made a dream come true.

Yet outside India few have heard of Dr. B.V. Parameswara Rao, 50, who brought the Andhra Pradesh story to Cincinnati a few days ago as guest of a retired Indian army colonel, Vataranyan "Bala" Balakrishnan, and his physician wife, Dr. Kamala Balakrishnan. He let Cincinnatians — especially the Indian community of around 500 families — know the miracles unfolding in the villages.

HIS MISSION was also to seek their help to make more happen. He invited contributions to a $450,000 rural health-development project that includes a 10-bed hospital and for which $200,000 has already been raised. He invited Indians to return home to help breathe a new spirit into the villages where 82% — or 600 million — of the country's population live. He contends that educated people, having been given much, must give more.

Rao is a supersalesman, but not in the usual fashion. The genius of this gentle man is his listening to what people want — offering a suggestion here and there — and then helping them achieve their goal. He scorns handouts. He prefers instead that "glimmer of hope" that shines through as people, once moribund, see what they can do — and do it. "Adopt villages — not as some bankers do, giving a loan here or two there — not with free gifts (which hurt their self-esteem and pride) but gifts of your company," he wrote in a report on the Bhagavatula Charitable Trust (BCT), one of the engines of change and of which he is secretary. "What . . . they need is a personal nod of approval, a smile of friendship, a heart of (a) fellow being."

RAO WAS so unknown in India that when Robert S. McNamara, then in his last days as president of the World Bank, sent word to New Delhi in 1981 that he wanted to meet with him on his upcoming trip, the authorities were stumped. They'd never heard of him, but McNamara somehow had. Then as the day of McNamara's visit was almost there, no one had contacted the village worker who in 1967 received a doctorate in minerals science from Penn State University. Police were sent to find and get him on a plane to Delhi.

"I didn't know what was happening when the police came," Rao said in an interview. "I thought I was being arrested. I didn't even have time to change clothes." In New Delhi, his hosts got him hurriedly into more appropriate attire for the meeting with McNamara, Prime Minister Indira Gandhi and other top officials. Mrs. Gandhi got a laugh when she heard Rao had been so mystified.

His is, surely, a man-bites-dog story. It began in World War II, when he and his family took a year's refuge in a village from their home in Bombay. The seed was planted, taking root as Rao grew up, received his master's degree in nuclear engineering and went to work for the atomic energy commission in New Delhi. He had been impressed by the "native wisdom" among farmers with scant or no formal education. By the time the chance for his doctorate at Penn State came, he was all but certain that he would return to work in the villages.

"BUT I needed to get self confidence to know that I just wasn't trying to escape," Rao said. "I got that self confidence at Penn State." His father couldn't understand it, but Rao resisted lucrative offers to stay in America and shunned the cities of India. His future, with his wife's support, was to be in the villages, where at first he was greeted with suspicion, but soon with joy and expectation as villagers poured out of their thatched-roof homes to greet him.

So such projects today as a high school, poultry farm, gas plant and salt-mining operation run by natives, who exclude middlemen, are tribute to his work, though he'd credit the people.

In one village, 100% illiteracy was cut in three months to 30% after the women enlisted an eighth-grade girl from a neighboring community as their teacher. Women of 10 or 12 villages now stitch together "adda" leaves to produce the equivalent of around 400,000 paper plates monthly for sale. Handicrafts for the home, lace-making, embroidery and even toy-making are other Gandhian-style cottage industries that have mushroomed. Men who once idled away their time in card games have learned carpentry and other skills.

FUNDS FOR Rao's work as "catalyst" — the term he uses — now come 60% from banks, 20% from the government and 20% from such international groups as West Germany's Central Protestant Agency for Development. But with the BCT-owned salt plant that employs 1,200 workers, Rao hopes the work will be wholly self-supporting by 1987. Chances are it will.

• *Robert Webb is a member of* The Enquirer's *editorial board.*

A MEETING WITH DR. B.V. PARAMESWARA RAO OF BCT IS ARRANGED ON SUNDAY, SEPT. 23, '84 BETWEEN 2-4.30 PM AT ST. JOHN'S UKRANIAN CATHOLIC CHURCH, RT. 10 & SO. JEFFERSON RD.* PLEASE ATTEND AND KNOW FIRST HAND ABOUT DR. RAO'S EXPERIENCES. SPONSERED BY AIA & VIP CLUB AND OTHER INTERESTED FRIENDS. FOR INFO. DR. BHAVARAJU, (201) 334-4586. (*WHIPPANY, N.J.)

DIRNS. Rt. 287 to Rt. 10 East towards Whippany. After 1st light (jefferson Rd.) first right into the parking lot of the church. On Rt. 10 West jug handle left at Jefferson Rd. and left into parking lot.


EVERY DAY IS A SALE DAY

BEST BUY IN TOWN

J.P. GENERAL GROCERS

86-15 ROOSEVELT AVE.
JACKSON HEIGHTS, N.Y. 11372
(212) 639-6300

*We carry a full range of Indian/Pakistani Groceries and spices. Patak's Pickles. Long Grain Rice. Toordal and many more items.*
*Mail Order accepted.*
*Rent Video Cassettes Dollar a day.*
*Fresh vegetables, records and audio cassettes are available.*

Ample Parking Available.
Open 7 Days 10.00 a.m. to 7.30 p.m.

01845 1284


EVERY DAY IS A SALE DAY

EVERY DAY IS A SALE DAY

EVERY DAY IS A SALE DAY


0184S 1284

## అనాథ బాల్యం

ఎవరో పారేసిన చాక్లెట్ కాగితాల్ని చప్పరించే
బాల్యం
ఎంగిలి బిచ్చెపు మెతుకుల్ని దొంగగా తినే బాల్యం
తల్లికోసం వెతుక్కునే నిరంతర బాల్యం
అస్థిపంజరంలో మూగగా అనాథ బాల్యం

రైల్వే స్టేషన్లలో
తనను చూస్తూనే సామాను జాగ్రత్త చేసుకునే మనుషులు.
పెద్దపెద్ద గేట్లవెనుక తనకోసమే కాచుకున్న కుక్కలు
భయంతో కేకేసి రోడ్డుమీద పడ్డప్పుడు
లేవనెత్తటానికి వెనకాడే చేతులు

ఆకలిలో మిట్ట మధ్యాహ్నం అరిగిపోతుంది
పాన్‌షాపుల ముందు ఎర్రమరకల్లో సాయంత్రం
జారి పోతుంది
గుడిమెట్లమీదుగా చీకటి దిగివస్తుంది

చీకటి పడితే
చిరుగులు కనిపించవనే సంతోషం తప్ప
నిద్ర పడితే
కలలు మేల్కొంటాయనే ఆనందంతప్ప-మరేముంది?

కలలో అమ్మ:
మసకగా మలినంగా
నీరసంగా జ్వరంగా అమ్మ
అమ్మ గొంతుచుట్టూ బిగిసిన పీడలు
ఆ గొంతులో స్పృహ తప్పిన కేకలు
కల భయంతో వణికిపోతుంది
అమ్మ ఆఖరి శ్వాసగా మారినట్లు గాలి స్తంభిస్తుంది
ఎక్కడో ఒక మూగ చుక్క నిస్సహాయ ప్రేమతో
స్పందిస్తుంది

ఏడుపు దిగమింగుకొని
వెలుతురు కోసం వెతుక్కుంటూ బయలుదేరుతుంది
అనాథ బాల్యం

—అమ్మంగి వేణుగోపాల్

---

## బసవరాజు అప్పారావు గీతం

ఆకాశముపై - చుక్కలని గూర్చుచు
అదేపనిగ యోచింపకుమ మనసా
ఆకాశంబున నేమి కలదు నీ
అనుభవమ్ము తప్పింపగ మనసా ॥ఆ॥

1. చల్లని వెన్నెల ఉసురుసురను చును
సంతాపము పడేదేటికో మనసా
ఎల్ల జగమ్ముల నీ వెన్నెల యే
చల్లదే ప్రేమపరాగము మనసా ॥ఆ॥

2. సురనది మెడనూగు పద్మపత్రికము
మురికి చెరువులో వేతువే మనసా
సరసముగ బాడు కోకిలకు కాకి
సావాసపు ట్లవుదుములే మనసా ॥ఆ॥

3. కమ్మని తావులిడు రోజాదండను
కన్నీరు పువ్వు గుత్తువే మనసా
అమృతములో విషము కలుపుకొని
అంత తప్పుత్రాగనేల మనసా ॥ఆ॥

— సేకరణ: శ్రీమతి రాణి ఉంబ
ఫ్లషింగ్, న్యూయార్క్.


7

(212) 565-6516

OPEN 7 DAYS

ALI APPLIANCES, INC.

T.V.'S • MAJOR APPLIANCES ETC.
(110-220 VOLTS)
RETAIL • WHOLESALE • EXPORT
MAIL ORDER

35-62 73RD ST.
JACKSON HEIGHTS, NY 11372

01845I284

Happy New Year
Compliments of

Burra International, Inc.
Investment • Marketing • Consulting

7 West 18 Street
New York, NY. 10011

02845O185

CORALS, PEARLS, JADE, CRYSTALS
TURQUOISE AND COSTUME JEWELRY
AT DISCOUNT PRICES

NEETHA CORALS
IMPORTER

CALL : NEETA ACHARYA
TEL 212-779-2947
34-36, 70 TH STREET
JACKSON HEIGHTS, NY 11372
* 4 BLOCKS FROM SAM & RAJ *
* 2 MILES FROM HINDU TEMPLE
VIA NORTHERN BLVD *
* OPEN 7 DAYS BY APPOINTMENT
* MAIL ORDERS WELCOMED

KNOW THY ROOTS

4. KARIMNAGAR DISTRICT

Area: 11,824 Sq. Km.; Population: 2,436,075
Location: 17°50'-19°5' Longitude; 78°29'-80°22' Latitude.
Rivers: Godavari & its tributaries: Maneru, Kulleru, Bakkavaagu, Mallavaagu.
Temp.: Max: 71°C, Min. 24°C.
Rainfall: 858 mm.
Literacy: Junior Colleges-Boys,14;Girls,1; Private,1. Degree Colleges-Boys,6;Girls,1; Private,1.
Towns & Population: Karimnagar,85,957;Janagam,70,176;Jagityala,53,209;Sirisilla,34,147;Koratla,30,193;Peddapalli,23,759; Metpalli,18,303;Vemulavada,3,204;Manthani,12,756;Kothapalli,8,735;Ramagundam,12,118; Huzurabad,20,408.
Power: 252,431 Kw.
Hôspitals: Hospitals,13;Dispensaries,6; Primary Health Centers,20;Indian Medicine,51;Unani,12;Homeopathi,2.
Industries: Small Scale Industries: 723, Heavy to Medium Industry Centers: 8. Capital:174,000,000 Rupees.
Food Production; 257,000 tons.
Specialities: Silver Filligree work, The biggest coal based fertilizer factory in Asia. National Thermal Power Corporation's Electric Power station produces 2000 megawatts of electricity.

..........

5. KURNOOL DISTRICT

Area: 18,799 Sq.Km.;Population:2,404,358.
Location: 76°58'-78°25'Longitude, 14°51'-16°4' Latitude;
Rivers: Krishna, Tungabhadra and its tributaries, Hundri,Gundlakamma and Penna's tributary, Kunderu.
TemMax.60°C,MIn.6°C.Rainfall: 622 mm.
LIteracy: Junior Colleges:Boys,15;Girls,1; Private,9. Degree Colleges:Boys,5;Girls,1; Private,7.
Towns & Population: Kurnool,2,06,661;Adoni,1,08,905;Nadyala,88,217;Yemmiganuru,50,713; Srisailam Project,23,913;Banaganipalle,14,426;Bugganipalle,11,179;Dronachalam,22,078;Nadikotkuru,22,901;Atmakuru,22,130; Allagadda,18,508.
Power: 182,697 Kw.
Hospitals: Hospitals,14;Dispensaries,38, Primary Health Centers,23;Indian Medicine,1 Dispensaries,63. Unani dispensaries,6; Homeopathi dispensaries,3.
Industries:Small Scale,822;Heavy & Medium,16. Capital: Rs. 71,000,0000.
Food Production: 339,000 tons.
Specialities: Handloom Bedsheets,Blankets, Cement Factory, Vegetable Shortening by Birla, Srisailam temple, Raghavendra Mantralayam, Cotton and Peanut production.


KELLY'S VIDEO STOP INC.

Wholesale Electronics & Video Movies

565-2230
565-2118

76-10 Roosevelt Ave.
Jackson Heights, N.Y. 11372
Telex: 961533
Kelly's Video NYK



GREETINGS
FOR
THE TELUGU FINE ARTS SOCIETY
from

G O M A   C H A N D R A

TRAVEL AGENT

Please contact me for all your domestic and international travel needs for excellent, courteous and efficient services at BARGAIN PRICES.

Telephone:

(212) 725-2496   11 A.M. - 5 P.M.

(212) 478-9208   7 A.M. - 9 A.M.

013451284

## రుద్రనేత్రం - పెద్దకథ - శ్రీ ఎ. శేషగిరిరావు

(గత సంచిక తరువాయి)

"అర్థరాత్రి దాటిపోయింది" అని అనుకున్నాడు పైడయ్య. కటింగుదాటాక పల్లపు అడివి ప్రారంభమయింది. పట్టాలకి ఇరువైపులా రానురాను తుప్పలతోనూ, బండరాళ్ళతోనూ చిట్టడవి విస్తరించుకొని ఉంది. అక్కడక్కడా దూరంలో కొండవాగులలో మెట్టభూములు కూడా వున్నాయి కొండపంటల్ని కాపలా కాయడానికి వేసుకున్న అరపలమీద దీపాలు మసగ్గా కనిపిస్తున్నాయి.

పైడయ్య నడక సాఫీగా వేగంగా సాగుతోంది. మరో మైలు వరకూ తూములూ, కానాలూ, కటింగులూ తగలవు. ప్రక్క పొదల్లో "క్రీచ్ క్రీచ్" మని గింజుకుంటున్న అరుపు. గుడ్లగూబ తుప్పల్లో ఎలకని వేటాడి గోళ్ళలో చిక్కించుకుని ఎగిరి పోతోంది.

ఆకాశం తెరిపిస్తోంది. నీటి మేఘాలు తెరలు తెరలుగా ఆకాశంమీద పరుగెత్తుతూ దూరంగా కొండల్లోకి పారిపోతున్నటున్నాయి. మబ్బులు పల్చబడుతూ విడిపోతున్నాయి.

నడుస్తున్న పైడయ్యకి రకరకాల ఆలోచన్లు వస్తున్నాయి. అక్కడ లైను పొడవునా ప్రతి చెట్టుకీ, గట్టుకీ ఏవేవో కథలు చెబుతూ ఉంటారు. ఆ బ్రిడ్జిక్రింద దెయ్యం ఉందని, ఆలైను ప్రక్కన ఆమ్మోరు గజ్జల చప్పుడు వినిపిస్తూ ఉంటుందని. పట్టాలకి అడ్డంగా తాటిచెట్టు ప్రమాణంలో తాటి రాకాసి నించొని కళ్ళ వెంఒడి నిప్పులు కురిపిస్తుంటుందని రకరకాల కథలున్నాయి. ఆ ప్రాంతాలు దాటుతున్నప్పుడల్లా ఎంత ధైర్యవంతుడయినా పైడయ్య గుండెల్లో చిన్నబితుకు పుట్టేది. ధైర్యం కూడగట్టుకోడానికి పాటలు పాడేవాడు. కుక్కతోకబుర్లాడుతూ ఉండేవాడు.

ఏనుగుల తూము దగ్గరౌతోంది. దూరంగాకొండలదిగువున అడివిపందుల్ని తోలడానికి డబ్బాలు వాయిస్తూ 'హేయ్' 'హేయ్' మని వేస్తున్న కేకలు స్పష్టాస్పష్టంగా గాలిలో తేలుతూ వినిపిస్తున్నాయి.

ఏనుగుల తూము దగ్గరికి వచ్చేసరికి కప్పల అరుపులు నలువైపులనుంచీ తారస్థాయిలో వినిపిస్తూ చెవులు గింగుర్లెత్తిపోతున్నాయి. పైడయ్య తూముగట్టుమీద నిలబడి పరీక్షగా చూశాడు. తూముగట్టుకి ఎక్కడా గండి పడలేదు. లైనుదిట్టంగానే ఉంది. లైను మీద నడుస్తూఇరుప్రక్కలా మెట్లంగిరాయి పేకింగు చూశాడు. సరిగ్గా ఉంది. గట్టిగా తుమ్మొచ్చింది. ఆ చప్పుడికి కప్పల బెకబెకలు తక్కున మీట నొక్కినట్టు ఆగిపోయి ఒక్కసారి నిశ్శబ్దం ఆవరించుకుంది. క్రిందికి చూశాడు. తూముల్లోనించి నీరు పొర్లుతూ పారుతోంది. వర్షపునీరు పాయలు పాయలుగా కొండల్లోనించి దిగి అడవిలో తుప్పల్ని దాటుకుంటూ ఏకమైపోతూ తూముల్లోనించి సుడులు తిరుగుతూ వొరుసుకుంటూ పరుగులుతీస్తూ పారుతోంది. తూముల దగ్గర ఏర్పడిన సుడి ఆ నిశ్శబ్దంలో 'గీ' మని అరుస్తూ ఒళ్ళు జలదరింప జేస్తోంది.

"ఈ తూముకి ఎప్పుడూ ఢోకాలేదు. ఎంత పారినా వర్షం నీరేకదా. ఎటొచ్చీ 'ఎర్రిగడ్డ' కానాయే చూసుకోవాల. అక్కడ మూడు గేడలేకమైపోతాయి అని అనుకుంటూ నడక సాగిస్తున్నాడు.

ఏనుగుల తూము దూరమౌతోంది. తిరిగి కప్పల అరుపులు అక్కడక్కడ ఆరంభమై అంచెలంచెలుగా మందలుగా అరుస్తున్న వాటి అరుపులు నడుస్తూన్న దూరమౌతున్న పైడయ్యకి వినిపిస్తున్నాయి. మబ్బులు తొలగిన నీలాకాశంలో చంద్రుడు కాంతి పుంజుకుంటూ తేలుతున్నాడు.

దూరాన కొండల్లోకొండగొర్రె 'కార్' మని అరిచింది. "మరి వర్షంరాదు. పూర్తిగా తేలిపోతోంది. అడవిలో జంతువులు కూడా బైటకు వస్తున్నాయి" అని అనుకుంటూ నడుస్తున్నాడు. వెన్నెల్లో తన నీడనిచూసుకుంటున్నాడు. నున్నని రైలు పట్టాలమీద మంచుబొట్లు వెన్నెలలో ప్రతిఫలిస్తూ అక్కడక్కడా ముత్యాల్లా మెరుస్తున్నాయి. అప్పుడు అకస్మాత్తుగా కుక్క జ్ఞావకం వచ్చింది. వెనక్కి తిరిగి చూశాడు. కుక్క పొదల్లో కుంటి కాలెత్తి ఉచ్చపోస్తోంది. మనస్సులో నవ్వుకున్నాడు. యజమాని వెనక్కి తిరగ్గానే కుక్క కుంటుకుంటూ పరుగెత్తుకుంటూ వచ్చి పైడయ్య మీదికి ఎగబాకబోతూ చేతిలాంతరు పైకప్పు చురుక్కుమని 'కంయ్' మని అరిచింది. "పిచ్చిలంజ" అని లాలనగాకొట్టి నడక సాగిస్తున్నాడు.

ఆకాశం మీద తెల్లటి గాజు పొరలాంటి తెలి మబ్బు చంద్రుణ్ణి దాటుకున్నప్పుడు దానిలో నుంచి ప్రతిఫలించిన చంద్ర ాంతి మరింత తీక్షణంగా ఒక్కసారి వెలిగి కొండల్నీ, అడవిని వెన్నెలతో ముంచెత్తేసింది.

బొంగ్ర కప్ప అరుపు "బార్! బార్! బిక్....బిక్'' మని వినిపించింది. మిగతా కప్పల బెకబెకల మధ్యలో దాని అరుపు బొంగురుగా వికృతంగా వినిపిస్తోంది.

"ఎర్రిగడ్డకానా" దగ్గరపడుతోంది అనుకున్నాడు పైడయ్య. చలిగా ఉంటే బనీను సర్దుకున్నాడు.

నీరు పారుతున్న శబ్దం దగ్గరవుతున్న కొద్దీ హోరుగా వినిపిస్తోంది.

ఆకాశం మీదికి చూసి ఒంటి గంట దాటిందేమో అనుకున్నాడు.

కొండల మీద నుంచి మంచు తెర లోయల్లోకి పాకురుతూ దిగుతోంది.

కానా దగ్గరికి వచ్చేసరికి కానా క్రింద నీరు అల్లకల్లోలంగా గర్జిస్తున్నట్లు వినిపిస్తోంది. జల ప్రళయంలా ఉంది. ఆ నిర్జన ప్రదేశంలో జల ప్రవాహపు అలజడి గుండెల్ని అదర గొట్టేస్తోంది.

లాంతరు వత్తి పెద్దది చేసి కానామీద స్లీపర్ల మీద నుంచి దాటుతున్నాడు. కానా మొత్తం ఊగిపోతుందా అని భయం వేసింది. క్రింద నుంచి పారుతున్న నీరు స్లీపర్ల సందుల్లోంచి వెన్నెల పడి వెలుగు వడ వెలుగు నీడల్లో వికృతంగా విలయ తాండవం చేస్తున్నట్లు పొంగి పొంగి పారుతుంది, ఎగిరిపడ్తూ, గర్జిస్తోంది. వరద కానా గటని ఢీకొంటూ గుభేల్! గుభేల్ మని ఎగిరి పడుతూ. పిచ్చిగా సుడులు తిరుగుతూ. హుంకరిస్తూ ప్రవహిస్తోంది. స్లీపర్లు దాటుకున్న పైడయ్య కాళ్ళు ఒణుకుతున్నాయి. బ్రిడ్జి క్రింద లోతుగా పారుతున్న జలప్రవాహవేగాన్ని చూడలేకపోతున్నాడు. అలా నడుస్తూనే లైనుని, కానాని పరీక్షగా చూస్తున్నాడు. ''పరవాలేదు లైను దిట్టంగానే ఉంది'' అనుకున్నాడు.

బ్రిడ్జి మీద నుంచి కనుచూపు మేర వరకూ చూస్తున్నాడు. ఎర్రిగడ్డ వరద వెన్నెలలో దూరంగా తళతళ మెరుస్తూ, ఆయాసంతో ఎగిరిపడుతూ దగ్గరౌతూ ఉంగలు ఉంగలుగా చుట్టుకుని పొర్లుకొస్తూ, కానాలో ప్రవేశిస్తున్నప్పుడు గట్ల మధ్య ఇరుక్కుపోయి, రెచ్చిపోతూ గట్లని ఢీకొట్టుకొంటూ. ఎగసిపోతూ. బ్రిడ్జి స్తంభాలని గుద్దుకుంటూ, తోసుకుంటూ శివాలెత్తినట్లు ఉరకలేస్తూ పారుతోంది.

దుంగలు. చచ్చిపోయిన జంతు కళేబరాలు, గడ్డి. వేళ్ళతో తేలుతున్న చెట్లు వరదప్రవాహంలో కొట్టుకొస్తూ స్తంభాలని ఢీకొంటూ పల్టీలు కొడుతూ గిరగిర తిరుగుతున్నాయి. దూరంలో నీరు కోసేసిన గెడ్డ ఒడ్డున తుప్పల్లో ఇరుక్కున్న గేదెపెయ్య కళేబరంవెన్నెల్లోకనిపిస్తుంది. వెన్నెల్లో ఒడ్డున వరద నీళ్ళ నురుగులు గట్లను నాడుతున్నాయి.

బ్రిడ్జి దిగి లాంతరుకాంతిలో డేంజరు మార్కు చూశాడు- ఎర్రగీత దాటలేదు. పరవాలేదు—అనుకున్నాడు. గట్టు ప్రక్క కానా హోరులో చెవులువినిపించడంలేదు. లాంతరు వెలుగులో గట్టున రాళ్ళ సందుల్లోనుంచి పాములు తలలు బయటకుపెట్టి పలవల నాలికలు చాచుకుంటూ చూస్తున్నాయి. అక్కడ ఆలా వంటరిగా ఉండడం కొంచెం భయం వేసింది, గబ గబా గట్టెక్కి వంతెన దాటుకుంటూ మధ్యలో ఆగాడు. కుక్క 'కుంయ్' 'కుంయ్' మని కానా దగ్గర అరుస్తోంది, కానా ఎక్కి స్లీపర్లు దాటబోతూ క్రింద నీటి అలజడి చూసి అదిరిపోతూ తోక ముడుచుకుని వెనక్కిపోతోంది. నిస్సహాయంగా అరుస్తోంది.

"పొట్టిది స్లీపర్లు దాటలేక జడిసిపోతోంది'' అని వెనక్కి వచ్చాడు. దీనంగా మొఱగుతున్న దాని కళ్ళల్లోకి చూశాడు. లాంతరు క్రింద పెట్టి కుడి చేత్తో దాన్ని అమాంతంగా ఎత్తుకునిచంటి పిల్లలా చంకన వేసుకున్నాడు. బక్కగా ఉన్నా బరువుగా ఉంది దాని శ్వాస కుక్క కంపు కొడుతోంది. ఎడమ చేతితో లాంతరు తీసుకుని కుక్కనిమోసుకుంటూ దాని బరువుని తమాయించుకుంటూ పట్టి పట్టి అడుగులు వేసుకుంటూ స్లీపర్లు దాటుకుంటూ నడుస్తున్నాడు. వెన్నెలలో వంతెన మీద కుక్కతో నడుస్తున్న పైడయ్య చీకటితో చెక్కిన శిల్పంలా కనిపిస్తున్నాడు. అలా దాటుకుంటూ బ్రిడ్జి దాటాడు. కుక్కని దింపి తిమ్మిరెక్కుతున్న చేతుల్ని విదుల్చుకున్నాడు. కుక్క కూడా బద్ధకంగా ఒళ్ళు విదుల్చుకుంది.

పైడయ్యలాంతరుతోచుట్టవెలిగించాడు. పొగ వదులుతూ కాస్సేపు వెన్నెలలోకి కొండలమీదికి చూస్తూనిల్చున్నాడు. కుక్క 'గుర్ గుర్' మంటూ పట్టాల మీది కిదృష్టి కేంద్రీకరించుకుంటూకోపంగాఅరుస్తోంది దాని మెడమీదవెంట్రుకలు నిక్కబొడుచుకుని వెన్నెల్లో మెరుస్తున్నాయి. ఆవేశంతో ఒళ్ళంతా వణుకుతోంది. పళ్ళికిలించుకుంటూ దేనిమీదకో కలబడిపోతున్నట్లు ముందుకు అడుగు వేస్తూ తమాయించుకుని కసిగా మొరుగుతోంది.

వెన్నెలవెలుగులో రైలుపట్టాల మీద నుంచి పేద్దకొండచిలువ భారంగా పాకురుకుంటూదాటుతోంది అదిచూసిన పైడయ్య కుక్క మెడమీద చర్మం పట్టుకుని ముందుకుపోకుండా అదుపుచేస్తున్నాడు. అది విదిలించుకోడానికి గింజుకుంటోంది. పట్టాలుదాటి తుప్పల్లోనుంచి జరజరమని పాకురుతున్న కొండచిలువ శబ్దం దూరమౌతూ ఆగిపోయేవరకూ కుక్కని అలాగే పట్టి ఉంచాడు.

'వరదల్లో కొండచిలువ కొండల్లో నుంచి కొట్టుకొచ్చుంటుంది' అనుకున్నాడు.

'కుక్కలంజ పొట్టదైనా ఎంత వపురషం' అని మనస్సులో ముద్దుగా తిట్టుకుంటూ నడక ప్రారంభించాడు. ఎర్రిగడ్డకానాలో నీటిగర్జన రానురాను దూరమవుతోంది,

లైను గట్ల మీది నుంచి, సిమెంటు తూములమీదినుంచి పట్టాలమీదఎక్కుతూ దిగుతూ నడుస్తున్నాడు. చూపు లైనుమీద పరిశీలనగా పరుగెత్తుతోంది.

పద్నాలుగోనంబరు కల్వర్టు దగ్గరౌతున్నప్పుడు చిన్న మేష్టరు కుట్టి గుర్తుకొచ్చాడు. అక్కడ పట్టాలమీద కూర్చుని పిలుస్తున్న ఆడదెయ్యంకూడా గుర్తొచ్చింది. గట్టిగా పాడడం మొదలెట్టాడు. పాడుకుంటూ. దగ్గుకుంటూ. గొంతు సర్దుకుంటూ మళ్ళీ పాడుకుంటూ కల్వర్టు దాటుతూ పక్కని పొదల్లోకి చూశాడు. పొదలికి అవతల చేలమధ్య నిలువెత్తు మానవాకారం! పిచ్చిపూలవాసన రివ్వున వీచింది. ఆ వాసనలో ఆడమత్తు ఉంది! వళ్ళు జలదరించిపోయి అమాంతంగా

పాట మధ్యలో ఆపి కళ్ళు మూసుకున్నాడు. గాజుల సవ్వడి గాలిలో తేలుతోంది. పరుగెత్తుదామనుకున్నాడు. కళ్ళు తెరిచి చూశాడు. వెన్నెల. అదే మానవాకారం జుత్తు విరబోసుకునుంది. నవ్వుతున్నట్లు కూడా అనిపించింది. వెనకన కుక్క "భౌభౌ"మని అరుస్తోంది. గాలితెరరివ్వున వీచింది. మానవాకారం 'కటకట'మని ఊగింది. దిష్టిబొమ్మ! చెమటెక్కిపోయిన పైడయ్య నవ్వుకున్నాడు. తిరిగి నడక ప్రారంభించాడు.

రానురాను గాలిలో మార్పువస్తోంది. చలి చిక్కబడి సూదుల్లా పొడుస్తోంది. గాలిలో తేమవాసనలు తేలుతున్నాయి. ఆ వాసనల్ని గట్టిగాముక్కుతోపీల్చి ముక్కు చిట్లించుకుంటూ ఆకాశం వైపుచూశాడు. వెన్నెల మసకేసి ఒక్కసారి చీకటిపడినట్టయింది. నల్లటి నీటిమేఘం చంద్రుని మీదినుంచి దాటుతోంది. దాని నీడ తుప్పల్లోనుంచీ పొదలమీదనుంచీ పాకురుకుంటూ దాటుతోంది? ఆకాశం మసగబడుతోంది.

అక్కడక్కడ మబ్బులు కూడా భారంగ కదుల్తున్నాయి. దూరాన కొండలు కనిపించటంలేదు. మబ్బులు కొండల్ని కప్పుకుంటూ ఆకాశంమీద విస్తరించుకుంటున్నాయి.

ఈ అడివిలో ఎప్పుడు వర్షంవస్తాదో, ఎప్పుడు తేలిపోతాదో చెప్పవేం. అంతా నిమిషాలమీద జరిగిపోతాది. ఇంతవరకూ పుచ్చపువ్వుల్లా వెన్నెల కాసింది. మళ్ళీ ఇప్పుడు మేఘాలా! అందుకే వానరాకడ పేణం పోకడ ఎవరూ చెప్పనేరంటారు" అని అనుకుంటూ ఆకాశం నలువైపులా పరికిస్తూ అలుము కుంటున్న చీకట్లో నడుస్తున్నాడు.

ఆకాశం అంచులు మెరుస్తున్నాయి. కొండల్లో గడగడమని ఉరుముతోంది. 'వర్షం వస్తోంది' అని గబగబా నడక సాగిస్తున్నాడు. నిమిషాలమీద ఆకాశం మసగబారిపోతూ,మబ్బులు కమ్ముకుంటూ చంద్రుణ్ణి కప్పేస్తున్నాయి. పొదలు,చెట్లు ఊగుతున్నాయి. గాలి మెల్లమెల్లగా ఎక్కువవుతోంది.గాలిలో కొండల్లోనుంచి వర్షం వాసన. దూరంగా అడవిలో గలగలమని ఆకులమీద పడిన చినుకులు తెరలు తెరలుగా దాటుకుంటూ దగ్గరౌతున్నకొద్దీ టపటపమని స్పష్టంగా వినిపిస్తున్నాయి .... చినుకుల తెర దగ్గరౌతోంది. 'వర్షం కొట్టుకొస్తోంది' అని గబగబా నడుస్తున్నాడు పైడయ్య. చినుకులతెర 'జాం'మ్మని ఈదురుగాలిలో కలిసిపోతూ పైడయ్యని దాటుకుంటూ అవతలివైపు చెట్లలోనించి దూసుకుపోయింది. ఆకాశం మీదనుంచి తెరలుదించినట్లు తెరలు తెరలుగా వర్షం గాలిలో చెదిరిపోతూ చెట్లలోనుంచి పిచ్చిగాలులతో ఊగిపోతూ ఉధృతంగా కొట్తోంది. రానురాను కుంభవృష్టి. ఆకాశంమీద . పాము నాలికల్లా మెరుపు చీలికలు.

పైడయ్య తడిసి ముద్దయిపోతూ వణుకుతూ తలదాచుకోటానికి పరుగెత్తుకెళ్ళి దగ్గర్లో చెట్టుక్రింద నిల్చున్నాడు. కుక్క నీరుగారుతూ తోకముడుచుకుని పైడయ్య ప్రక్కనే "కుంయ్ కుంయ్" మంటూ దేవులాడుతోంది. చెట్టుక్రింద ఉన్నా ఒలిపిరి కొట్టేస్తూ తడుస్తూనే ఉన్నాడు. చెట్టు కొమ్మల్లోనుంచి నీటిబొట్లు ముఖంమీద పడుతూ చికాకుపరుస్తున్నాయ్. అలా చాలాసేపు తడుస్తు, వర్షాన్ని తిట్టుకుంటూ కుక్కని కసురుకుంటూ చెట్టు క్రింద నిల్చున్నాడు.

* * *

అలా అకస్మాత్తుగా వచ్చిపడిన వర్షం ఒక్క ఊపు ఊపి అంత త్వరగానూ వెలిసిపోతూ అవలివైపు అడవిని దాటుకుంటూ లోయల్లోకి వెళ్ళిపోయింది. రాను రాను లోయల్లో వర్షం. గాలి ఊళల్లోకలిసిపోయి దూరమైపోయింది.

ముఖంమీద నీటిని మోచేత్తో తుడుచుకుంటూ తిరిగి నడక ప్రారంభించాడు. వర్షంలో తడిసిన తుప్పల్లోనుంచి చెట్లలోనుంచి బురదవాసన, పసరువాసన కొడుతోంది.

లైను మలుపుతిరిగింది. కుడివైపు ఎత్తయిన కొండలు. కొండమీద పెద్ద పెద్ద బండరాళ్ళు గాలితాకిడికి దొర్లిపోయేటట్టు ఒకదాన్నొకటి ఆనుకుని మబ్బుపట్టిన ఆకాశం మసగమసగ వెలుగులో నల్లగా తీర్చిదిద్దినట్లు నిటారుగా నిల్చున్నాయి. ఎడమవైపు గట్టుని ఆనుకుని పెద్ద లోయ.

పైడయ్య కొండవాలులో నడుస్తున్నాడు.పట్టాలమీద దీపంకాంతి తిప్పుతూ పరీక్షిస్తున్నాడు.

అలా నడుస్తున్న పైడయ్యకి క్షణంసేపు కళ్ళుచెదిరినట్టయింది, అవ్యక్తంగా వళ్ళంతా జలదరించింది. లైనుకి అడ్డంగా ఏదో ఉన్నట్టనిపించింది. 'వర్షంనీరు కళ్ళలో పడి దృష్టి చెదరడంలేదుకదా' అనుకున్నాడు. లాంతరుపైకెత్తి చీకట్లో కళ్ళు ఓపిగా చిట్లించి చూసాడు. దీపం వెలుగులోదూరంగాపట్టాలమీద పెద్దబండరాయి అడ్డంగావడుంది. పైడయ్యఒక్కసారి బెంబేలెత్తిపోయి పట్టాలమీద పరుగెత్తుకుంటూ రాయిని సమీపించాడు. కొండల మీదినుంచి దొర్లిన బండరాయి మొత్తంపట్టాలకిఇరువైపులా ఆవరించేసుకుంది.చిన్నసైజు కొండలా ఉంది. రాయి మీద అప్రయత్నంగా చెయ్యివేశాడు. చలి పిడుగు తాకినట్లు ఒళ్ళంతా జివ్వుమంది. చాలా ఎత్తునుంచి దొర్లి పడటంవల్లరైలు పట్టాలు వంగిపోయి మెలికలు తిరిగిపోయున్నాయి, స్లీపర్లు నుగ్గునుగ్గు అయిపోయున్నాయి.

'ఇప్పుడు ఏంచేసేది?' అనుకుంటూ పిచ్చిగా ఆ రాయిచుట్టూ తిరుగుతున్నాడు. వెర్రెత్తినట్టు మెట్లుదిగి రాళ్ళమీద అటూ ఇటూ పరుగెత్తుతున్నాడు.

"డేంజర్!" ఒక్కసారి బుర్రలో ఫ్లాష్ అయింది -అపాయాన్నుంచి కాపాడాలి- రైలుబళ్ళు అటూ ఇటూ రాకుండా

WITH THE BEST COMPLIMENTS FROM

# FLUSHING CARPET CENTER

**36-51 MAIN STREET, FLUSHING, N.Y.**

Monday-Friday 9:30 A.M.-9:00 P.M.
Saturday 9:30 A.M.-6:00 P.M., Sunday 11 A.M.-5:00 P.M.

**353-5000**

FROM STORE TO FLOOR IN JUST ONE DAY

**On Sale**

OVER 50,000 SQ. YDS. IN STOCK

INCLUDING 1984 STYLES AND COLORS SUCH AS • Bigelow • Downs • Cabin Craft • Lees • Mohawk • Masland • Etc.

S P E C I A L   S A L E   I T E M S   E V E R Y   W E E K

10% REDUCTION WHEN YOU BRING THIS AD

CALL: Mr. ALI REZWANI

ఆపెయ్యాలి. లేకపోతే రైలు రాయిని ఢీకొని పట్టాలు తప్పి దొర్లిపోతుంది - ప్రక్కనే లోయ- రైలు అగాధాలలోతుల్లోకి దొర్లిపోతుంది. అమ్మో, అనుకున్నాడు.

ముందుకు లైన్లమీద పరుగెత్తాడు. ఎదురుగా వచ్చే బళ్ళకి అపాయం హెచ్చరిక కోసం అలా వందగజాలు పరుగెత్తి, అటునుంచి వచ్చే డ్రయివర్‌కి దూరాన్నుంచే ఎర్రదీపం కనిపించేటట్టుగా హేండ్ లాంప్ ఎర్రరంగు మార్చిగట్టు ప్రక్కన పెట్టాడు. తిరిగి వచ్చి పటాకీలు పెడతామని వచ్చిన దారినే వెనక్కిమళ్ళి రాయిని దాటుకుని అవతలి వైపు పరిగెత్తుతున్నాడు. చేతిలో దీపం లేదు. చీకట్లోలైన్ల మీద పసుగెత్తుతున్నాడు చీకట్లో గట్టుప్రక్కన మసగ్గాకనిపిస్తున్న టెలిగ్రాఫ్ స్తంభాలని అంచనాగా లెక్కపెట్టుకుంటూ తొమ్మిదో స్తంభం దగ్గర్లో ఫాగ్‌సిగ్నల్ని (పటాకీని) పట్టాలకి అమర్చాడు. తిరిగి అదే పరుగు.... మరో తొమ్మిది స్తంభాలు దాటి కమ్ములకు వరసగా మూడు పటాకీలని బిగించాడు. 'ఇటు కాపు కాసేశాను. ఫరవాలేదు. పటాకీలు పేలి బండిని ఆపేస్తాయి. ఇటువైపుబండికి దోకాలేదు. ఇక అటువైపుకాయాల' అని గాలిలా వెనక్కి తిరిగి పసుగు పరుగున టెలిగ్రాఫ్ స్తంభాలు దాటుకుంటూ రాయిని చుట్టు తిరిగి. వచ్చిని దారినే ఎదురుగా పసుగెత్తుతూ గట్టు దగ్గర ఎర్ర లాంతర్ని తీసుకుని, పటాకీలు బిగించడానికి ముందుకు పరుగెత్తుతున్నాడు. చీకట్లో తెలతెలగా మసగ్గా కనిపిస్తున్న టెలిగ్రాఫ్ స్తభాలని లెక్క బెట్టుకుంటూ పరుగెత్తుతున్నాడు. వెనక్కితిరిగిచూశాడు 'ఫరవాలేదు ఈ దూరంలో పటాకీ తగిలించొచ్చుననుకున్నాడు. కమ్ములమీద పటాకీ పెట్టి పట్టీలునొక్కి తగిలించాడు. తిరిగి పసుగెత్తుతున్నాడు. ఉజ్జాయింపుగా మరో తొమ్మిది కంబాలు దాటాల. ఆకాశం మేఘావృతంగా ఉంది చీకటిబాగా వ్యాపించుకొనుంది మంచు కూడా కురుస్తోంది.

ఎర్రలాంతరు వెలుగులో చీకట్లో తడుముకుంటూ పరుగెత్తుతున్నాడు. ఒగరుస్తున్నాడు. ఇంకా చాలా దూరం పసుగెత్తాల....ఒక కంబందాటి పోయింది, అలా పరుగెత్తుతున్న పైడయ్యకి దూరంగా కొండల్లో వెలుగు కనిపించింది. హఠాత్తుగా ఆగిపోయాడు. అది రైలు ఇంజను వెలుతురు.... కొండల్లోనుంచి ఆకాశం మీదికి పడుతూ స్పష్టంగా కనిపిస్తోంది. ఫాగ్ సిగ్నల్స్ అమర్చడానికి ఇంకా ఎనిమిది కంబాలు దాటాల. మెడలో మఫ్లరుతీసి నడుంకి గట్టిగా కట్టుకున్నాడు.

రెడ్ లైట్‌ని ఊపుకుంటూ రైలు పట్టాల మధ్యనించి పరుగెత్తుతున్నాడు పైడయ్య. ఆయాసంతో జాపోస్తున్నాడు. రాళ్ళని తన్నుకుంటూ స్లీపర్లని దాటుకుంటూ తూలుకుంటూ పరుగెత్తున్నాడు. పాదాలు చీరుకు పోతున్నాయి. అంతచలిలోనూ చెమటలు పట్టేస్తున్నాయి.

ఇంజను లైటుకాంతి దూరంగా కొండల్లోనుంచి చీకట్లో చిమ్ముకుంటూ దగ్గరౌతోంది.

రెండో స్తంభం దాటాడు. లోయలోనుంచిబండిదాటుతోంది. కొండలమధ్యలో ప్రతిధ్వనిస్తున్న రైలుశబ్దం దూరంనుంచి స్పష్టాస్పష్టంగా వినిపిస్తోంది. పరుగెత్తుతున్నపైడయ్య ఒకక్షణంసేపుఆగి చెవులు రిక్కించి విన్నాడు. పడుకుని రైలు పట్టాలమీద చెవిపెట్టి ఆలకిస్తున్నాడు. ధ్వని తరంగాలు పట్టాలలోనుంచి వినిపిస్తున్నాయి. పట్టాలు అదురుతున్నాయి. కొండల్లో నించి రైలు శరవేగంతో దూసుకువస్తోంది పైడయ్యలేచి ఎర్ర దీపంతో మళ్ళీ పరుగు.

మూడో స్తంభం దాటాడు.

దూరంగా 'బోయ్' మన్న డీజిల్ ఇంజను అరుపు పైడయ్య గుండెల్లోనుంచి ఒక్కసారి దూసుకు పోయినట్లయింది. బండి కటింగులోకి వచ్చేసింది.... ఫీంకరిస్తూ కటింగు దాటుతోంది.

నాలుగో స్తంభం దాటబోతూ ఆగాడు. తొమ్మిదో స్తంభాన్ని ఎలాగూ అందుకోలేడు. ఎందుకైనా మంచిదని అక్కడే మరో ఫాగ్‌సిగ్నల్ బిగించాడు. 'భగవంతుడా నీదే భారం' అనుకుంటూ ముందుగానే డ్రైవర్ని హెచ్చరించాలని పరుగెత్తున్నాడు.

తనతో తనవెనకాలే పరుగెత్తుకుని వస్తున్న కుక్కని గమనించలేదు. తన దృష్టినంతా వస్తున్న రైలుమీదే కేంద్రీకరించుకుంటూ పరుగెత్తుతున్నాడు. ఎలాగైనా రైలును ప్రమాదంనుంచి కాపాడాలి.... వెనకాలే కుంటుకుంటూ పరుగెత్తుకొస్తున్న కుక్క అప్రయత్నంగా పైడయ్యకాళ్ళలో పడింది. పైడయ్యతూలిపోతూ తమాయించుకున్నాడు. పట్టరాని కోపంతో రెచ్చిపోతూ బూతులు తిడుతూ దాన్ని కాలితో బలంపూర్తిగా తన్నాడు. అది 'కంయ్యో' అని అరుచుకుంటూ పట్టాల అవతలకి చేకట్లో ఎగిరిపడింది.

బండి గాలిలా కొట్టుకొస్తోంది- మలుపు తిరిగింది అంతే! ఒక్కసారి ఇంజన్ హెడ్‌లైట్ కాంతి దూరంలో జిగేల్‌మంది. వెలుతురు చిమ్ముకుంటూ చీకట్లని చీల్చుకుంటూ, తీక్షణమైన వెలుగుతో రైలు పట్టాలమీద దూసుకుంటూ నల్లటి రాక్షసిలా ఉరకలేసు కొచ్చేస్తోంది. ఎదురుగా పైడయ్య ఎర్రదీపాన్ని కిందికీ మీదకీ ఊపుతూ పిచ్చికేకలేస్తూ పరుగెత్తుతున్నాడు. ఇంజనువెనకాల పెట్టెల్లోనించి దీపాల వెలుగుకూడా కనిపించింది "అమ్మో! పాసింజరు బండి జనం" అని ఒణికిపోతూ తొట్రుపాటు పడిపోతూ ఇంకా తొందర తొందరగా రైలుపట్టాల మధ్యనుంచి పరుగెత్తుతున్నాడు.

డ్రైవరుకి పరుగెత్తుతున్న హెడ్‌లైట్ కాంతిలో దట్టంగా కురుస్తున్న పొగమంచులోనే, దూరంగా రైలుపట్టాల మీద పైడయ్య డేంజర్ లైట్ ఎర్రటినక్షత్రంలా దృశ్యాదృశ్యంగా కనిపించింది.

డ్రైవరు అనుమానంగా తదేకంగా చూస్తూ సీట్లోంచి లేచాడు. మంచు పొరల్లోనించి చెదురుతూ ఊగుతూ ఎర్ర దీపం దగ్గరౌతోంది. 'రెడ్‌లైట్' అరిచాడు అసిస్టెంటు

"డేంజర్" డ్రైవరు గుండె ఒక్కక్షణంలయతప్పినట్టయింది. అప్రయత్నంగా రైలు వేగాన్ని అదుపు చెయ్యడానికి ఆటోహేండిల్ అందుకున్నాడు. డేంజర్ విజిల్ అదేపనిగా కొట్టుకొస్తున్నాడు.

నిశ్శబ్దం ఆవరించుకున్న కొండల్లో రైలు అరుపులు గింగుర్లెత్తిపోతున్నాయి.

రంకెలు వేసుకు వస్తున్న ఇంజనూ, వెనకాల దడదడ మంటూ పరుగెత్తుతున్న పెట్టెల కుదుపులోనూ వేగంలోనూ పట్టాలు ఊగుతున్నాయి.

రైలు దూసుకు వచ్చేస్తోంది. టెలిగ్రాఫ్ స్తంభాలు,చెట్లు, తుప్పలూ హెడ్ లైటు వెలుగులోనించి మెరుపుల్లా చీకట్లోకి మాయమవుతున్నాయి.

స్పీడుకంట్రోలవుతున్నా డౌనుగ్రేడియంట్ కావడం చేత ఇంకా బండి పరుగెత్తుతూనే ఉంది. డ్రైవరూ, అసిస్టెంటు అదుపులోకి తేవడానికి విశ్వప్రయత్నం చేస్తున్నారు.... అఖరి ప్రయత్నంగా డైనమిక్ బ్రేక్‌వేశారు... మెల్లమెల్లగావాక్యూం పడుతోంది. బ్రేకులు 'క్రీచ్ క్రీచ్' మంటున్నాయి.

రైలు. ఇంకా పరుగెత్తుతూనే ఉంది.- రైలు మరీ దగ్గరయి పోయింది.

పైడయ్య అఖరిసారిగా పిచ్చిగా ఎర్రదీపం అదేపనిగా ఊపి ఊపి పట్టాల ప్రక్కకి గంతేసి తప్పుకున్నాడు.

"ఝూం"మ్మని ఇంజను పైడయ్యని దాటింది. ఇంజన్‌లో నుండి డ్రయివర్ తల పైకిపెట్టి "క్యాహై" అనిగట్టిగా అరిచాడు.

"పట్టాల మీద పెద్ద రాయి.... కొండ రాయి.... ఆపు బాబూ.... డేంజరూ" అని బలంపూర్తిగా అరుస్తు ఇంకా బాగావినిపించాలని రైలుతో పాటు పరుగెత్తుతూ అరుస్తున్నాడు.

పిచ్చిగా ఇంజను దూసుకుంటూ దాటిపోతోంది.

"ధడ్....ధడ్....ధడ్....ధడ్"పెట్టెలు ఊగుతూ దాటుతున్నాయి. పెట్టెలోనుంచి పడుతున్న వెలుగు నీడలు తెరలు తెరలుగా ప్రక్కన పరుగెత్తుతున్న పైడయ్య మీద నుంచి దాటుతున్నాయి. కళ్ళు చెదురుతున్నాయి. పైడయ్య అరుస్తూనే వున్నాడు-పరిగెత్తుతూనే వున్నాడు.

రైలు గోల, దూకుడు- ఊపు .... అదుపు-పట్టాల మీద చక్రాలరాపిడి పైడయ్య అరుపుల్ని మింగేస్తున్నాయి.

వెనకపడి పోతున్న పైడయ్య పరుగు అరుపులు.... పరుగు.... పరుగు.... ఆయాసం.... ఎగూపిరి.... పరుగు.... పరుగు


# SAVE TAXES

CONSULT

**DAMA VENKAIAH**

FOR

- Tax Planning
- Accounting Services
- Tax Preparation
- Audit Representation
- IRA/KEOGH Plans
- Personal Financial Planning
- Deferred Annuities
- Tax Advantaged Investments
- Income Splitting Devices
- Estate Tax Planning

**FINANCIAL SERVICES**

**(212) 359-7384**

**(212) 762-7173**

....అడ్డంగా రాయి....అమాంతం తూలి పోయాడు.... చావుకేక.... దాభ్-అంతే ఆఖరి కేక చక్రాలకింద నలిగిపోయింది. రైలు చక్రాలక్రింద ముక్కలైపోయి, ఇరుక్కుపోయి, పీలికలైపోయి, ముద్దలు ముద్దలుగా తుళ్ళి పోయింది పైడయ్య శరీరం

చీకట్లో చిందిన నెత్తురు మీదినించి వరుగుతీస్తూ, ఘీంకరించుకుంటూ రైలు దాటిపోయింది. చివర గార్డుపెట్టె వెనకాల ఎర్రదీపం చీకట్లో దీనంగా వెలవెలబోతూ దూరమైపోయింది.... అంతా చీకటి....

చక్రాలకి మరింత బిగుసుకుంటున్న బ్రేకులు బాధగా అరుస్తున్నట్లు క్రీచ్.... క్రీచ్....మని ఈడుస్తున్నాయి.

'ధూం' చీకట్లో చక్రాల క్రింద మెరుపుతో శబ్దం.....ఫాగ్ సిగ్నల్ పేలింది కొండల్లో నించి ప్రతిధ్వనించింది.

రైలువేగం రానురాను మందగిస్తోంది.

'ధూం' మరోఫాగ్‌సిగ్నల్ పేలింది. రైలు కుదుపుకుంటూ ఆగిపోయింది.

డ్రైవరుదిగాడు. వెనకాల నించి గార్డు దిగి టార్చిలైటు వేసుకుంటూ బ్రేక్‌ని, పెట్టెలని చూసుకుంటూ ఇంజను దగ్గర కొచ్చారు. పెట్రోల్ మెన్ ఊపిన డేంజర్ సిగ్నల్ గురించి. దాన్నిచాలాదూరం నుంచే చూసుకొస్తున్నట్టు వివరంగా చెప్పు కొచ్చారు డ్రయివర్ గార్డుకి.

"ఫాగ్ సిగ్నల్స్" కూడా పెట్టేడే! ఇంతకీ ఈ పెట్రోల్ మేన్ ఎక్కడ" అని గార్డు వెనకాల టార్చివేసి అటూ ఇటూ తిప్పాడు. మంచు దట్టంగా కురుస్తుండడం వల్ల టార్చి లైటు కాంతి దూరంగా పడడంలేదు. ఎక్కడా గట్టు ప్రక్కన మనిషిగాని 'ఎర్రలాంతరుకాని కనిపించలేదు.

''బాగా వెనకబడిపోయుంటాడు. డౌన్ గ్రేడియంట్‌లో బండిఒకంతటకంట్రోలు అవ్వలేదు. పదండసలు ఏమిటయిందో చూద్దాం. లైనుగాని వర్షానికికోసేసిందేమో అన్నాడు డ్రైవరు.

''నేను రియర్‌లో కాషన్‌గా ఫాగ్ సిగ్నల్స్ పెట్టివస్తాను- మీ అసిస్టెంటుని ఫాగ్ సిగ్నల్స్‌తో ముందుకు పంపి లైన్‌మీదపెట్టించి ఫ్రెంట్‌సైడ్ ప్రొటెచి చేయించండి. అసలుఅబ్‌స్ట్రక్షన్‌పాయింట్ ఎక్కడుందో చూడమని చెప్పండి'' అన్నాడు గార్డు.

ఫాగ్‌సిగ్నల్స్‌తో అసిస్టెంటు డ్రయివరూ, గార్డు ముందుకి వెనక్కి పరిగెత్తారు. గార్డు పటాకీలు తగిలించి తిరిగి ఇంజను దగ్గరికి వచ్చేసరికి డ్రయివరు, అసిస్టెంటు చాలాఎక్సైటింగ్‌గా మాట్లాడుతున్నారు అక్కడక్కడ పెట్టెల్లో నుంచి దిగిన ప్రయాణీకులుకూడా మెల్లమెల్లగా ఇంజను దగ్గరకు వచ్చి ఆ సంభాషణల్లో పాల్గొంటున్నారు. అందరి ముఖాల్లో ఆశ్చర్యం, భయం, టెన్షను కొట్టొచ్చినట్టు కన్పిస్తున్నాయి.

చాలా పెద్ద బౌల్డరు (బండరాయి) ట్రాక్‌కి అడ్డంగా పడిపోయింది, ట్రాక్ పూర్తిగా పాడయిపోయింది. పెట్రోల్ మేన్ ఫాగ్‌సిగ్నల్స్ ముందుగానే పెట్టేసున్నాడు" అని చెప్పాడు అసిస్టెంటు అప్పుడే వచ్చిన గార్డుతోనూ, గుమిగూడిన ప్రయాణీకులతోనూ.

"మైగాడ్! కొద్దిక్షణాల్లో మేజర్ ఏక్సిడెంటు ఎవర్టు అయిపోయింది .... ఎన్ని ప్రాణాలు పోయుణ్ణో" అన్నాడు డ్రైవరు హెడ్‌లైటు కాంతిపరుచుకున్న సుదీర్ఘమైన లైనుమీదికి చూస్తూ.

అంతవరకూ నిశ్చేష్టుడిగా నిలబడిపోయిన గార్డు ఈ వార్త హెడ్‌క్వార్టర్సు కంట్రోల్‌కి తెలియ పర్చడానికి వెనక్కి నడుస్తూ, మధ్యలో ప్రయాణీకులు వేస్తున్న ప్రశ్నలను సరిగ్గా వినిపించుకోకుండా తన వేను ఎక్కి ఎమర్జన్సీ టెలిఫోను పెట్టె తీశాడు. దగ్గరలోనున్న టెలిగ్రాఫ్ స్తంభందగ్గరకు వెళ్ళిఅసిస్టెంటుడ్రయివరు టార్చివేస్తుంటే స్తంభం ఎక్కి టెలిఫోన్ తీగలు తగిలించాడు, ఇరువైపుల స్టేషన్లకి ఫోనుచేసి తప్పిపోయిన ప్రమాదం గురించి చెప్పేడు. లైనుమీద బళ్ళు విడిచిపెట్టకుండా బ్లాక్‌చెయ్యమని హెచ్చరించాడు. వెంటనే హెడ్ క్వార్టర్సు కంట్రోలు కనక్ట్‌చేసి ప్రమాదంగురించి, అబ్‌స్ట్రక్షన్ గురించి వివరంగా చెబుతూ రిలీఫ్ ఆపరేషన్ల గురించి తక్షణం ఏర్పాట్లు చెయ్యమని చెప్పేడు.

ఆ వార్త అందుకోగానే కంట్రోలు రూంలో ఒక్కసారి అలజడి ప్రారంభమయింది. కంట్రోలర్ ఆవార్తవిని హుటాహుటిగా ఆపరేటింగ్, ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీర్లకి, ఆఫీసర్లకి, డి. ఆర్. ఎం. కి ఫోన్లమీద ఫోన్‌లు చేస్తూ చెప్పేడు. ఆఫీసర్ల ఇళ్ళకి ఆ రాత్రి జీపులు బయలుదేరాయి. మంచి నిద్రలో ఫోన్ రింగులకి లేచిపోయారు. ఆఫీసర్లు ఆ మెసేజ్ అందుకుని వాళ్ళసబార్డినేట్స్‌కి ఫోన్‌చేస్తూ కంట్రోల్ రూమ్ దగ్గరకు తక్షణం బయలుదేరి రమ్మని ఆదేశిస్తూ జీపుల మీద కంట్రోల్ రూంకి పరుగులు తీశారు.

అంత వరకూ రైలు దగ్గరికి పెట్రోల్ మాన్ రాకపోవడం వల్ల డ్రయివరుకు, గార్డుకి చిన్న అనుమానం కలిగింది. "ఇంతవరకు రాలేదేమిటి చెప్మా. పదండి ఒక సారి అలా చూసివద్దాం" అన్నాడు గార్డు. గార్డు, అసిస్టెంటు డ్రైవరూ అక్కడ చేరిన మరో ఇద్దరు ప్రయాణీకులూ. టార్చిలైట్లు వేసుకుంటూ తిప్పుకుంటూ బయలుదేరారు. రైలు పట్టాల మీద చుట్టుపట్ల లైట్లు పెట్రోల్ మెన్ కోసం వెతుకుతున్నారు. అలా కొంత దూరం నడిచేసరికి పట్టాల మీద ఏదోనల్లటిది కనిపించేసరికి దగ్గరగా వెళ్ళి లైటు వేసి చూశాడు. మనిషి తల వెంట్రుకలు చర్మంతో పట్టాలకు అంటుకుని ఉంది.

"మైగాడ్ ! రన్ ఓవరయిపోయాడు. చచ్చిపోయాడు ....... ప్రక్కనే పరుగెత్తుతూ దేన్నో తన్నుకుని ఉంటాడు. ఆ స్పీడుకి బండి క్రిందికి లాగేసింది" అన్నాడు అసిస్టెంటు డ్రైవరు.

మరి కాస్తంత దూరంలో మాంసం ముద్దలు, పేగులు ... తెగిపోయిన పాదం ....మెదడు తుళ్ళిపోయి ముద్దలు ముద్దలుగా పడుంది.. ఇంకాస్త దూరంలో అడ్డంగా తిరిగిపోయిన గుండెలోనించి బయటకు వచ్చేసిన గుండెకాయ. ఊపిరి తిత్తులు- భయంకరంగానూ. జుగుప్సాకరంగానూ ఉంది....చీకట్లో ఆ దృశ్యం

మరి చూడలేక "లెట్జ్ గోబేక్" అన్నాడు గార్డు.

కంట్రోల్ రూం హడావిడిగా ఉంది. కంట్రోల్ రూంలో ఎమర్జెన్సీ మీటింగు జరుగుతోంది. ఫోన్లు మీద ఫోన్లు రింగవుతున్నాయి. ఇరు వైపులా స్టేషన్లలోబళ్ళు నిలుపు చెయ్యమని కంట్రోల్ నుంచి ఆదేశాలిచ్చారు, దగ్గర్లో ఉన్న పి. డబ్ల్యు డిఇకి, ఇంజనీరింగు గేంగులకి స్పాట్‌ని చేరుకొమ్మని ఆర్డర్సు ఇచ్చారు.

సైరన్ మూడుసార్లు అరిచింది. బ్రేక్ డౌన్‌గేంగు తయారయి సిద్ధపడిపోయింది. అవసరమైతే బండరాయిని తొలగించడానికి ఉపయోగించడానికి క్రేన్ కూడా సిద్ధమయింది. గంట వ్యవధిలో రిలీఫ్ స్పెషల్ ఆఫీసర్లతో, పరికరాలతో, కూలీలతో అబ్‌స్ట్రక్షన్‌స్పాటుకి హుటాహుటిన బయలుదేరింది.

తెల్లవార్లూ బండిలో ఎవరూ నిద్రపోలేదు. కిందికి దిగి జట్లు జట్లుగా ప్రయాణీకులు మాట్లాడుకుంటున్నారు. ఏనోట విన్నా పెట్రోల్‌మేన్ గురించే మాట్లాడుకుంటున్నారు. వాడి చావుని దీనాతిదీనంగా చెప్పుకుంటున్నారు. ప్రమాదాన్ని ఆపడంలో వాడు కనబరచిన ధైర్యాన్ని సాహసాన్ని. ప్రాణత్యాగాన్ని మెచ్చుకుంటూ బాధపడుతున్నారు.

దూరంగా కొండల మీద ఆకాశం తెల్లబడుతోంది. తెల్లవారుజాము. మంచు కురుస్తూ. చలి వణికించేస్తోంది. అడివిలో అక్కడక్కడా మేల్కొన్నపిట్టలు అరుస్తున్నాయి. వెలుగొస్తోంది. మసక వెలుగులో చెట్లు, కొండలు, విడుతున్నమంచుతెరలో నుంచి దృశ్యాదృశ్యంగాకనిపిస్తున్నాయి.

"ధూమ్.... ధూమ్.... ధూమ్" మని ఫాగ్‌సిగ్నల్స్‌ని తొక్కుకుంటూమోటారు ట్రాలీ దూసుకువచ్చింది. పి. డబ్ల్యు.ఐ స్పాట్ ఇన్‌స్పెక్షను చేస్తున్నాడు. బండరాయిని గేంగోళ్ళు కదల్చలేరు అని నిర్ధారణ కొచ్చారు. వెంటనే ట్రాలీలు, రిలీఫ్‌స్పెషలు, సాల్వేజి ట్రెయినూ ఒకటి తరువాత ఒకటి ప్రమాదస్థలానికి చేరుకున్నాయి. ఇంజనీర్లు, ఆఫీసర్లు,ఇన్‌స్పెక్టర్లు, గేంగుకూలీలు. మెకానిక్‌లు గోలగోలగా దిగారు. బండరాయిని. అది దొర్లడం వల్ల చెడిపోయిన ట్రాక్‌నీ ఇన్‌స్పెక్టు చేస్తున్నారు. రెండు రోజుల నుంచి వర్షాలవల్ల రాయి స్లిప్ అయింది. వెంటనే బండని తొలగించి చెడిపోయిన పట్టాల స్థానే కొత్త ట్రాక్ వెయ్యడానికి ఇంజనీర్లు ఆదేశాలిచ్చారు.

సామాన్లు,పరికరాలు యుద్ధప్రాతిపదిక మీద సమకూరుస్తున్నారు. ఫోన్‌ల మీద తెప్పిస్తున్నారు. టెంటులు వేశారు. పని ప్రారంభమయింది.

బాగా పొద్దెక్కింది.

పెట్రోల్‌మేన్ పైడయ్య సంగతి విని పెద్దాఫీసరుగారు చాలా బాధపడ్డారు. రైల్వేతరపున కాంపెన్‌సేషన్‌తో పాటు వాడి కుటుంబానికి పెద్దమొత్తంలో బహుమతిని అందజెయ్యడానికి వాడి పిల్లల్లో ఎవరికైనా ఉద్యోగం ఇవ్వడానికి తక్షణం ఏర్పాట్లు చేస్తానని హామీ ఇచ్చారు. అక్కడున్న గేంగు కూలీలు,ఇనస్పెక్టరు పైడయ్యకి నా అన్నవాళ్ళు ఎవరూలేరని చెప్పేసరికి 'పూర్‌ఫెలో' అని పెదవి విరిచి బాధగా పైడయ్య రన్‌ఓవర్ అయిపోయిన స్పాటు చూడ్డానికి అందరూ బయలుదేరారు.

మానవ కళేబరం అవశేషాలు, నెత్తుటి ముద్దలు, మాంసంకండలు పట్టాల మీద' గట్టుప్రక్కనా పది గజాలదూరం వరకూ చెల్లాచెదురుగా పడిఉన్నాయి. పైడయ్య చేతి లాంతరు విరిగిపోయి తుప్పల్లో పడుంది. పట్టాల మీద ఎండిపోయిన నెత్తురు నల్లగా అట్టకట్టుకునుంది.

అందరూ నిశ్శబ్దంగానూ, మౌనంగానూ అలా చూస్తుండగా వెనకాలనుంచి మళయాళ కుట్టి అప్పుడే ట్రాలీదిగి ఒగరుస్తూ, పరుగెత్తుకుంటూ వచ్చాడు. తూలిపోతున్నాడు. తన కంటి ముందు చెల్లాచెదురుగా పడున్న పైడయ్య శరీర అవశేషాల్ని చూసి ఒక్కసారి అరవబోయి నోరు తెరిచి పిచ్చిచూపులు చూస్తూ కుప్పగా కూలిపోయాడు. అందరూ కలసి కుట్టిని లేవనెత్తి ముఖానికి నీళ్ళు కొట్టి పడుకోబెట్టారు. తెలివిలోకి వచ్చి వికావికలైపోతూ గొల్లున ఏడుస్తున్నాడు. బెక్కుతున్నాడు. అలా పైడయ్య అవశేషాల లైఫ్ చూస్తూ అక్కడే వుండిపోయాడు.

పని ప్రారంభం అయింది.

"గుభ్"...."గుభిళ్".... "ధూమ్" బ్లాస్టింగ్ చేస్తున్నారు. కదపడానికి వీలుపడని కొండరాయిని మందు పెట్టి పేల్చేస్తున్నారు. గునపాలు, పారలు, సిమ్మెటల చప్పుళ్ళు. పాడైపోయిన లైనుని తొలగిస్తున్నారు. కొత్త పట్టాల్ని, స్లీపర్లని బిగిస్తున్నారు. మెట్లంగి రాయి పేకింగు చేస్తున్నారు. చకచకా పని సాగిపోతోంది. గంట గంటకీ వర్క్‌ప్రోగ్రెస్‌ని డైరెక్టు లింకు ద్వారా హెడ్ క్వార్టర్సుకి తెలియపరుస్తున్నారు- కంట్రోల్‌తో కాంటాక్టు చేస్తూనే ఉన్నారు.

పోలీసులు వచ్చి శవ పంచాయితీ జరిపించి పైడయ్య అవశేషాల్ని అంత్యక్రియలు జరపడానికి అనుమతించారు. శవం ముక్కల్ని గేంగు కూలీలు ఏరి

ప్రక్కన పోగు చేస్తున్నారు. వాళ్ళతో పాటు ఏడ్చి, ఏడ్చి కన్నీరు ఇంకిపోయి దుఃఖం ఇగిరిపోయిన గుండెని రాయి చేసుకున్న మళయాళీ మాస్టరూ కుట్టికూడా స్వహస్తాలతో పైడయ్య అవశేషాలని ఎక్కడా మిగలకుండా ఏరుతూ పోగు చేస్తున్నాడు.

చెట్ల మీద అక్కడక్కడ రాంబందులు దిగుతూ మెడలు చాచుకుంటూ చూస్తున్నాయి.

ప్రక్కన పొదల్లో ఈగలు జమ్మున లేచాయి. పైడయ్య చెయ్యి అందులో ఇరుక్కుని ఉంది. ఆకాశం వైపు చాపిన చెయ్యి "భగవంతుడా బండిని రక్షించు అన్నట్లు ఉంది. దాన్ని తుప్పల్లోనించి తీసి కళ్ళకద్దుకుని ఆప్యాయంగా తీసుకువస్తున్న కుట్టినిచూస్తూ అందరూ శిలాప్రతిమల్లా నిలబడిపోయారు.

పైడయ్య అవశేషాల కుప్పలోంచి అప్పటికే చిన్న నీచువాసన కొడుతోంది. ఈగలు ముసురుతున్నాయి.

లైనుగట్టు ప్రక్కనే పెద్ద గొయ్యి తవ్వారు అందులో పైడయ్య శరీరావశేషాలనిపూడ్చిపెట్టారు. ఆఫీసర్లతో సహా అందరూ అక్కడే నిలబడి పైడయ్య అంతిమయాత్రని మౌనంగాచూస్తున్నారు.

గొయ్యికప్పడం పూర్తయింది కుట్టి పైడయ్యసమాధికి సాష్టాంగనమస్కారం చేశాడు.

సూర్యుడు పడమటి కొండలో కృంగిపోతున్నాడు. ఆకాశం ఎర్రబారుతోంది.

కుట్టి తల వంచుకుని నిశ్శబ్దంగా పెద్ద ఇంజనీరుగారి వద్దకు వచ్చి గుడ్లనీరు కక్కుతూ అమాంతంగా అతని చేతులు పుచ్చుకుంటూ గుండెల్లో తన్నుకొస్తున్న దుఃఖాన్ని తమాయించుకుంటూ "నేను స్మాల్‌పాక్స్‌తో చచ్చిపోతూంటే నన్ను డే అండ్ నైట్ కనిపెట్టుకుని సేవజేసి తండ్రిలా కాపాడాడు. జస్ట్ లైక్ మై ఫాదర్ లైక్ ఎ ఫాదర్ .... ఇంత మిజరబుల్ డెత్తా ముస్ట్ డై. వేర్ ఈజ్ గాడ్. ఈజ్ దిస్ వాజ్ జస్టిస్— ఫక్ ది హెల్" అని హిస్టీరికల్‌గా అరిచాడు. అందరూ సముదాయిస్తూ కుట్టిని అక్కడనుంచి తీసుకుపోయారు. పని పూర్తయింది.

సామాన్లు సరుకుని ట్రాలీలు, రిలీఫ్ ట్రుయిన్, సార్వేజి స్పెషలూకూడా ఆఫీసర్లని, స్టాఫ్‌ని తీసుకుని బయలుదేరి వెళ్ళిపోయాయి. రైలుబండి కదిలింది. కొత్త కమ్ముల మీద నెమ్మదిగానడుస్తూ,దాటుకుని రానురాను వేగం పుంజుకుంటూ వెళ్ళిపోయాడు దూరంగా విజిల్.... కొండల్ని దాటుకుంటూ వెళ్ళిపోయింది.

మెల్లమెల్లగా అడవిలో నీడలు విస్తరించుకుంటూ చీకట్లు ముసురుకుంటున్నాయి. అంతా నిర్మానుష్యం.

లైనుగట్టు ప్రక్క పైడయ్య సమాధికి కొంచెం దూరంలో ఒక టెంటు. ఇద్దరు గేంగు కూలీలు మాత్రమే మిగిలారు. కొత్తగా వేసిన పట్టాలని నెమ్మదిగా దాటమని వచ్చే పోయే బళ్ళకి సిగ్నల్స్ ఇస్తూ హెచ్చరించడానికి వాళ్ళని అక్కడ ఉంచారు.

బాగా చీకటిపడింది. టెంటులోంచి దీపం వెలుగు బైటికి పడుతోంది. లోపల ఇద్దరు కూలీలు మాట్లాడుకుంటున్నారు.

చంద్రుడు నిండుగా ప్రకాశిస్తున్నాడు. వెన్నెలలోనుంచి మంచుకురుస్తోంది.

వచ్చేపోయే బళ్ళకి టెంటు బయటికి వచ్చి విజిల్ ఊదుతూ పచ్చలాంతరు ఊపుతూ ఆ రాత్రంతా కాషన్ ఇస్తూనే ఉన్నారు. అర్థరాత్రి దాటిపోయింది. ఒక గేంగు కూలీకి నిద్రపట్టేసింది, మరొకడు ముంచుకొస్తున్న నిద్రని తమాయించుకుంటూ మెలకువగా ఉండడానికి ప్రయత్నిస్తున్నాడు.

బయట రైలుపట్టాలమీద, టెంటుకు కాస్త దూరంలో ఏదో అలికిడి అయినట్లు నిద్ర ముంచుకొస్తున్న వాడికి స్పష్టాస్పష్టంగా వినిపించింది. నిద్ర కళ్ళు నులుపుకుంటూ టెంటులోనుంచే చెవులు రిక్కించి విన్నాడు. ఎవరో మూలుగుతున్నట్లు ఉండుండి వినిపిస్తోంది.పట్టాల మీద రాళ్ళు దొర్లుతున్నాయి- పైడయ్య చావు....శవం ముక్కలు జ్ఞప్తికివచ్చేయి. వళ్ళు ఝల్లుమంది. పైడయ్య దయ్యం అయిపోయి పట్టాలమీద తిరుగుతున్నాడు. అర్థరాత్రి.... నిశ్శబ్దం. ప్రక్కనే నిద్రపోతున్న గేంగుకూలీనిలేపాడు. అటువైపు విను అన్నట్లు సాంజ్ఞచేశాడు.

మళ్ళీ మూలుగులు- దీనంగా వినిపిస్తున్నాయి.... స్పష్టంగా వినిపిస్తున్నాయి.

ఇద్దరు కూలీలు ధైర్యం కూడగట్టుకుని టెంటులోనుంచే భయం భయంగా తలలు బయటకు పెట్టి కలయజూశారు.

పుచ్చపువ్వులాంటి వెన్నెల. పట్టాల మధ్యలోదూరంగా ఏదో నల్లటి ఆకారం నడుస్తోంది. పైడయ్య బండి కిందపడిన పట్టాలని వాసన చూస్తోంది. స్లీపర్లమధ్య దేన్నో వెతుకుతోంది. ఉండుండి రాళ్ళని కాళ్ళతో బకురుతోంది. తల పైకెత్తి గాలిలో వాసనల్ని పసిగడుతోంది- సన్నటి మూలుగులు -పైడయ్య పొట్టకుక్క కొంది కుంటుకుంటూ నడుస్తోంది. "పైడయ్య కుక్కరా" అనిఇద్దరూబయటకి వచ్చారు.


మనషుల అలికిడి పసికట్టి పట్టాల మధ్యనిల్చొని వాళ్ళవైపు చూసి గుర్రుమంది. వెన్నెల ప్రతిఫలిస్తున్న దానికళ్ళు పేలవంగా మెరుస్తున్నాయి. "అదుకూడా పోయాడు ఒంటరి దయిపోయింది. అది కోసం దేవులాడుతోంది పాపం" అనుకుంటూ టెంటులోకి వెళ్ళిపోయారు.

ఆ రాత్రంతా కుక్క పట్టాల మధ్య నడుస్తూ, మూలుగుతూ ఆకాశంవైపు మోరఎత్తి ఏడుస్తోంది, పిలుస్తోంది, విలపిస్తోంది- తిరిగిరాని పైడయ్య కోసం.

టెంటులో కూలీలకి మగత నిద్రలో రైలు పట్టాల మీద కుక్కఏడుపులు అలా తెల్లవార్లూ వినిపిస్తూనే ఉన్నాయి. చుట్టూ అడవీ, కొండలూ, వెన్నెలా, చంద్రుడూ మూగసాక్షులుగా ఆ నిశ్శబ్దవాతావరణంలో దీనాతి దీనమైన ఆ మూగజీవి ఆక్రందనలు వింటున్నాయి.

తెల తెలవారుతోంది. కొండలో తీతువు పిట్ట అరుస్తోంది.

[నా చిన్నతంలో ఎన్నో కథలు చెప్పిన వదిన అల్లం సీతయ్యమ్మకి— ఈ కథ అంకితం] ఘ కేశగిరిరావు




సత్యం వధ సర్వ్యం డి

శవరంజని

ఓ అమెరికా భాగ్యవంతుడు వీలునామా రాస్తూ తన అంత్యక్రియలప్పుడు తప్పని సరిగా బ్యాండు మేళం పెట్టాలన్నాడు.

"చిత్తం తమరా సందర్భంలో ఏ పాట వినదలుచుకున్నారో కూడా చెబితే, ఆ పాట కూడా రాస్తాను" అన్నాడు అతి వినయంగా వీలునామా రాస్తున్న ప్లీడరు.

అధికారం ఆల్కహాల్ లాంటిది. ఎంత తొందరగా పట్టిస్తే అంత త్వరగా నెత్తికెక్కుతుంది.

HOME VIEWING HAPPINESS FROM

Hvi

Home Video (India) Pvt. Ltd.

FOR BEST QUALITY ORIGINAL

VIDEO CASSETTES

OF HINDI & REGIONAL FILMS

Sole Distributors for
North America:
N. SETHIA (N.Y.), INC.
310 Madison Av. Suite 704
New York, NY 10017.
(212) 557-1114/1115

01845/284

1 The first 'battle of sexes' match took place in 1973, between Bobby Riggs and Margaret Court (Tennis). Bobby Riggs, the veteran tennis star, always felt that men are superior to women in all fields, especially in sports and games. He challenged the then tennis champion, Mrs Court and won. But he lost badly to Mrs Billie Jean King later.

2. "Lord and Taylor", established in 1826. It is in Manhattan, between 38th and 39th streets in fifth avenue.

3. It was on July 20th, 4.18.pm EDT, in 1969, Neil Armstrong said those words, when lunar lander named Eagle, landed on the surface of the moon in the 'Sea of Tranquility'. Apollo 11 carrying the command module Columbia, commanded by Com. Collins and the Eagle were sent with the sole mission of landing on moon for the first time with man. Later Armstrong acclaimed "That's one small step for man, one giant leap for mankind", when his booted foot left the first human foot (boot) print on the powdery grey soil of moon.

4. The word is 'hook'. In boxing, it is left or right hook, in basketball, it is a 'hookshot', in fishing, it is a 'fishing hook', in hockey, it is a penalty or offense; in baseball, it is a hookside; in football, it is a hook pattern and button hooking; in golf, hook is used to describe a curved path the ball takes when hit.

5. Surprise ! It was only last year (1983) that the first World Elephant Polo tournment was conducted at a place called Jungle Lodge, 75 miles from Khatmandu, Nepal, and was won by home team, The Tiger Tops. Six teams from Britain, India, Sri Lanka and Nepal participated. This year it is going to be held at the same place from Dec 6th to 14th. The ball is made up of regulation bamboo and the mallets are 90 to 96 inches long. A soccar ball was tried first, but the elephants crushed it. A team consists of 4 elephants, each one having one player and two mahouts (one in front and one behind the player).

6. The biggest departmental store in the world is, of course, Macy's at Herald Square, that is 6th avenue and W 34th street.

7. Paul Revere's first profession was dentistry. He was one of the first who put DDS at the end of his name. He was also a silversmith. His famous ride from Boston to Lexington on April 18-19, 1775 made him a national hero during the revolution He also engraved the seal of the Colonies and also prepared the denture for George Washington !

8. 2000 volts given in surges of 1/2 to 1/3 seconds, at 1 minute or more intervals, until the heart stops. Although a person can die with as low as 50 volts electricity on prolonged contact, the agony and suffering is practically nil with higher voltages. Voltages above 3000 volts burns the skin and make ugly burn marks (like wheals) or discolored skin on the dead body. In legal execution 2000 volts is surged into the body at least in two places simultaneously - namely brain (head) which 'stuns' the brain and the person becomes unconscious totally and immediately; and thro' the heart, which throws the heart into very rapid and irregular ventricular contractions, called ventricular fibrillation, which is followed by stoppage of the heart.

9. Believe it or not, they all write their articles standing up !

10. Lombard Street ( San Francisco) which has 8 s-shaped bends within one block, is known so.

11. Bill Rodgers. Last one on 10.29.79.

12. Rocky Marciano, also known as Brockton Bomber, won all his 49 professional bouts, 43 by Knock Outs, defended his title 6 times, and was killed in a plane crash in Iowa on Aug. 31st, 1969, oneday prior to his birthday. (46th).

13. Belgium ! In a recently released WHO report, Belgium with its very heavy tourist traffic continues to hold the previlage of having maximum restaurants per capita income.

14. James Buchanan. His fiancee committed suicide when he was 28. His niece Harriet Lane acted as his hostess when he was the President.

15. The two important conditions are : He or she must be a born citizen of this country and second, must be at least 35 years old.

Contd. on P.15

16. Many people, notably cine actors like Clark Gable, and many other rich people like Hearst, have their own zoos, in this country with permission and supervision by Deparment of Parks.
The only person known to have had a floating zoo, was Noah (Bible story).

17. Many people think Florida to have the longest coastline amongst all the continental USA, but Michigan leads Florida by a few miles longer coastline !

18. Surprisingly most animals do not have more than 2 knee joints (with knee caps or'patella' as they are called). Only elephants have 4 knee joints and 4 knee caps !

19. Based on the information provided by various companies which produce the 'xerox' type of paper, in 1983, at least 279 millions of copies would have been made in USA.

20. Madagascar, the 4th largest island in the world, is in Indian ocean, and got its independance in 1960 from France.

---

# మేఘమాల

విమానంలో వెడుతున్నాను ఒకరోజు మిట్ట మధ్యాహ్నం
ఢిల్లీలో పైరవీ చేసుకోవలసిన పనొకటి పడింది నాకు.
ఆకాశ లోకంలో అవినీతి నల్లని మబ్బులుగా పరుచుకుందని విన్నాను గాని
కండ్లారా ఎప్పుడూ చూశ్చేదు.
సూర్యుడి కెంత దగ్గర్లోకి వచ్చానో అని
చూస్తూ కూర్చున్నాను పైకి
కొన్ని మబ్బులు తోసుకుంటూ వచ్చి విమానంలో దూరి
కటికిృన నా కాళ్ళు పట్టుకున్నాయి
కవిత్వం రాయడం మానేయమని
మబ్బుల వ్యవస్థ వ్యతిరేకత కవిత్వం రాయడం మానుకోమని
మార్పులోని అనర్థాల ప్రచారానికి పూనుకోమని
ప్రకృతిలో భాగమైన తమ అందాన్ని వర్ణించమని
మానవ ప్రవృత్తిలో భాగమైన తమ చేష్టల్ని సహించమని
అందంగా చెప్పుకోమన్నాయి కవిత్వం అసలు విషయం వదిలేసి
పైన నింగి కింద నేలా యీ మహాప్రకృతి వింత చూడమన్నాయి
ఢిల్లీలో నా పని నిమిషాలమీద పూర్తి చేస్తాయట పోకుండా ఫోన్లమీద
అదంత త్వరగా ముగిసేది కాదని అనుమానించాయి కాబోలు
ఆఖర్ని బేరానికి దిగి నా వెలెంతో చెప్పమన్నాయి
అమూల్యాన్ని నిర్ణయించడం అసాధ్యమని తప్పుకున్నాను.

పరిస్థితులు వివరంగా చర్చించుకుని
కాల నిర్ణయం చేసే అనంత విప్లవ సమితి అర్జంటు మీటింగుకు వెళుతున్నాన్నేను
ఆ మాట చెప్తే విమానం టిక్కెట్టు దొరకదు.
అందుకే నాకు ఢిల్లీలో పైరవీ చేసుకోవలసిన పనొకటి పడింది!

—కుందుర్తి

---

## పద్మ

ఇరుగు పొరుగు మేడల మీద వాటాలలోకి అద్దెకు వచ్చిన వాళ్ళ తాలూకు రమణ. పద్మ- తాము వేరు వేరు కాలేజీలలో ఒకే క్లాసు చదువుతున్నట్లుగా తెలుసుకున్నారు. హఠాత్తుగా ఒక రోజున కలిసిన మాటలలో. ఆ చనువుతోనే. ఒకనాడు పద్మ రమణ సహాయం అర్థించింది. తన నొకానొకడు మొరటుగా వెంబడిస్తున్నాడని అందమైన ఆడపిల్ల తన "హెల్ప్" కోరినందు కుబ్బి తబ్బిబ్బయి. అతగాడిని ఒక దరువువేసి కూర్చున్నాడు "హీరో"లాగ. తానామెకు అందగాడయిన రక్షకుడుగా భావించి. ఇంకా రెండు కేసులలాగే పరిష్కరించడంతో. చనువుతో సినిమాలు. షికార్లు ఆ పిల్లతో జరిగిపోయినై. రక్షకుడనే భావంలో నుంచి ప్రియుడనే భావం పెంచుకున్నాడు రమణ.

పద్మకు తన అందాన్ని చూసి పురుషులాకర్షణలో పడాలనేది ఒక ఉబలాటం! అందుకని చొరవగా మాట్లాడుతుంది. దానిని. ఆకర్షణనూ అవకాశంగా తీసుకొని స్నేహం చేసే మగపిల్లవాడు. తట్టుకోలేక వెంటబడితే పద్మ ఇరుకులో పడి అతగాడిని వదలించుకోవడం కోసం రమణకు తన నిస్సహాయతను వెల్లడించి ఆశ్రయం కోరి అడ్డుపెట్టుకుంది. అలాంటి సరదాలు ఆ విధంగా తీర్చుకుంటూనే. పరీక్ష ఫ్యాసయితే. ఆమె మీద మోజు పెంచుకొని. చదువుకు ఎగనామం పెట్టి. రమణ తప్పి ఊరుకున్నాడు.

కొన్నాళ్ళకు ఇదేతరహాలో పద్మ. ఇంకొక 'బోయ్ ఫ్రెండ్' తో ఉండటం చూశాడు రమణ. ఆమె ఒంటరిగా వుండగా ఉక్రోషంతో నీ వింత ద్రోహి వనుకోలేదని కర్కశంగా అనేశాడు. "నామీద నీకేమిటి అధికారం? హెల్ప్ అడిగితే చేశావు. అందుకనే నీతో సినిమాలకు వచ్చాను- చెల్లు!" అనేసింది రోషంతో. "నీవు నా దానివనుకున్నాను." అన్నాడు కరుకుగా. "పరీక్ష తప్పిన మొద్దువు! ఏమయినా అనుకుంటావు" అన్నది. "ఛీ! మోసకత్తెవు!" అని వెళ్ళిపోయాడు కాండ్రించి ఉమ్మి వేసి.

పద్మ తన తలి దండ్రులను రమణ తల్లి దండ్రుల దగ్గరకు తీసుకువచ్చింది మరురోజున. "మీ అబ్బాయి. నన్ను తన దానిననుకున్నాడుట! ఏదో ఇరుగుపొరుగు పిల్లవాడు కదా అని చనువుగా మాట్లాడితే హద్దు తప్పుకున్నాడు. మీరు అదుపులో పెట్టుకుంటారా? మమ్మల్ని పెట్టించమన్నారా?" అన్నది.

తల్లిదండ్రులు రమణను అడిగారు "ఆ పిల్ల చెప్పేది నిజమేనా?" అని.

"నిజమే! తప్పంతా నాదే" అని తల వంచుకున్నాడు రమణ. "మేము మందలిస్తాం" అన్నారు తల్లి దండ్రులు. పద్మ విజయగర్వంతో వెళ్ళిపోయింది. రమణ కంటి వెంట రెండు నీటి బొట్లు రాలినై.

—పైడిపాటి సుబ్బరామశాస్త్రి


For your dining pleasure

Visit

VEENA INDIA RESTAURANT

(212) 672-0100

VEGETARIAN & NON-VEGETARIAN CUISINE

VEENA THALI ...ONLY $4.95

75-14 BROADWAY, ELMHURST
QUEENS, NEW YORK 11373

closed on mondays

(212) 672-0100

02845 0185

## తెలుగు కళాసమితి సమర్పించు రుధిరోద్గారి దీపావళి మహోత్సవ సంరంభములు

## TELUGU FINE ARTS SOCIETY PRESENTS RUDIRODGAARI DEEPAVALI FESTIVAL HIGHLIGHTS

NOVEMBER 3, 1984, SATURDAY at 2:30 P.M. at CONACKAMACK MIDDLE SCHOOL, PISCATAWAY, NEW JERSEY (TENTATIVE) DETAILED PROGRAM IN OCTOBER, 1984, ISSUE:

1. ART SHOW: IT IS PLANNED TO HAVE AN ART EXHIBITION. SKETCHES, PAINTINGS, DOLLS, EMBRODERY ITEMS ARE WELCOME: FOR DETAILS PLEASE CONTACT: MR. KRISHNA VEMURI, (201) 560-8362 OR DR. K. RAGHUNATHAN, (201) 463-0876.
2. CHIEF GUEST: KALAPRAPURNA: BALANTHRAPU RAJANI KANTHA RAO ('RAJANI)
ముఖ్యాతిథి : కళాప్రపూర్ణ : శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావుగారు ("రజని")
PRODUCER EMERITUS, ALL INDIA RADIO, DOORADARSHAN, SCHOLAR, POET, PLAYWRIGHT, MUSICOLOGIST. "ఆంధ్ర వాగ్గేయకార చరిత్రము" రచయిత.
WILL SPEAK ON "EVOLUTION OF TELUGU MUSIC and MUSICIANS" – WILL ALSO RECITE HIS EVER POPULAR LYRICS WITH LIVE ACCOMPANIMENTS. PLEASE DO NOT MISS THIS RARE OPPORTUNITY TO MEET ONE OF THE EMINENT TELUGUS.
3. "కృష్ణాంజలి, జతి స్వరం" — కూచిపూడి నృత్యాలు – BY STUDENTS OF VEMPATI CHINNA SATYAM AND OUR YOUTH MEMBERS.
4. POT-POURRI CULTURAL ACTIVITIES – ORGANIZED AND CONDUCTED BY TELUGU ASSOCIATION OF YOUTHS. PLEASE PARTICIPATE.

DETAILS IN OCTOBER, 1984 ISSUE.

మన తెలుగు సంస్కృతి, కళావ్యాప్తులకై కంకణం కట్టుకున్న తెలుగు కళాసమితి అభివృద్ధికి తోడ్పడండి. మీ చందాలు, అభిప్రాయాలు, అమూల్య సహాయ సహకారాలు కావాలి. సభ్యత్వము స్వీకరించండి. ఈ తెలుగు జ్యోతిని మీ కరములలో దేదీప్యంగా వెలిగేటట్లు చేయండి. త్వరలోనే ఈ జ్యోతి మరిన్ని పుటలతో వెలువడుతుంది. క్రొత్త శీర్షికలు, కొంగ్రొత్త కథలు. వివరములకు (201) 463-0876.

*Please Patronize our Advertisers.*


# DOCTORS & DENTISTS

ALWAYS WANTED TO OWN A COMPUTER TO MANAGE YOUR PRACTICE!

OUR MEDIPAX IS THE ANSWER, AT AN AFFORDABLE PRICE TO DO

* PATIENT BILLING, INSURANCE CLAIMS & CROSS-BILLING
* DAILY, MONTHLY & YEAR-TO-DATE FINANCIAL REPORTS
* STATISTICAL REPORTS BY PROCEDURES & DIAGNOSTICS
* AGING OF PATIENT BALANCES & A LOT LOT LOT MORE!!!

AT THE TOUCH OF A FINGER AND IS AS EASY AS "ABC" TO USE.

OR CUSTOMIZE MEDIPAX TO SUIT YOUR PRACTICE & SPECIALITY

WE GUARANTEE ON SITE SERVICE FOR OUR SOFTWARE.

MEDIPAX SOFTWARE RUNS ON THE POPULAR IBM MICRO COMPUTERS

FOR A FREE DEMONSTRATION AT YOUR PREMISES

CALL

201-287-3163 201-561-5491 201-787-6318

# MICROPAX INC.,

101 RODAK CIRCLE, EDISON, NJ 08817

038450285